ntnews.com
నమస్తే తెలంగాణ
శుక్రవారం 20 అక్టోబర్ 2023




కార్వాన్ నియోజకవర్గంలో మాతా జాగరణ్ మహోత్సవంలో ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణ, నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్ పాల్గొని పూజలు చేశారు. నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు.

**- అబిడ్స్, అక్టోబర్ 19**

## మాతా విశాల్ జాగరణ్‌తో ఆధ్యాత్మికత



మురళీధర్‌బాగ్‌లో కార్యక్రమంలో పాల్గొన్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్

అబిడ్స్, అక్టోబర్ 19 : మాతా విశాల్ జాగరణ్‌తో ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్ అన్నారు. మురళీధర్‌బాగ్‌లో నెలకొల్పిన దుర్గా మాత మండపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పూజలు చేశారు. అశీష్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. దేవీ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని వాడ డలా అమ్మవారి విగ్రహాలను నెలకొల్పి పూజలు చేయడంతో పాటు అన్నదానం, మాతా విశాల్ జాగరణ్ నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఆశీష్‌కుమార్ యాదవ్‌ను సన్మానించారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ ఉత్సవాలు అని నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రహీంపురాలో నవ రాత్రి ఉత్సవ్ – 2023 బతుకమ్మ, దాండియా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్‌తో కలిసి అమ్మవారి విగ్రహానికి పూజలు చేశారు. గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్ నేతృత్వంలో నవరాత్రి ఉత్సవ్ కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమన్నారు. మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్ గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రాకేశ్ సింగ్ పాల్గొన్నారు. **- అబిడ్స్, అక్టోబర్ 19**



చార్మినార్‌లోని ఈదీ బజార్ యూపీహెచ్‌సీలోని బతుకమ్మ సంబురాలు హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో నిర్వహించారు. డీఎంహెచ్‌వో బద్దం రాజశ్రీ, క్లస్టర్ ఎస్‌పీహెచ్‌వో పీహెచ్‌ఎస్, ఏఎన్‌ఎం, ఆశలు, సిబ్బందితో కలిసి బతుకమ్మను ఆడి ప్రోత్సహించారు. కార్యక్రమంలో డాక్టర్ టక్కురు పఠాన్, పీహెచ్‌ఎం పద్మశ్రీ, స్టాఫ్‌నర్సు బుజ్జి, సాలమ్మ, ఏఎన్‌ఎం ప్రమీల, పుష్ప, సలోమి, ఆసియాబేగం పాల్గొన్నారు. **- సిటీబ్యూరో, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ)**

# గోల్కొండ కోటపై గులాబీ జెండా ఎగురవేస్తాం



ప్రజల ఆశీర్వాదంతో గోల్కొండ కోటపై గులాబీజెండా ఎగురవేస్తామని కార్వాన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. గురువారం దసరా నేపథ్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే జీహెచ్‌ఎంసీ పారిశుధ్య విభాగం కార్మికులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జియాగూడ డివిజన్ మహిళలకు చీరల పంపిణీ నిర్వహిస్తూన్నట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్రకృష్ణ మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జియాగూడ డివిజన్ నాయకులు నరహరిచారి, శ్రీనివాస్ గుప్త, ఉమేశ్ పాల్గొన్నారు. **- జియాగూడ, అక్టోబర్ 19**

## దివ్యాంగుల అభ్యున్నతికి కృషి



తెలంగాణ భవన్‌లో జరిగిన దివ్యాంగుల సమావేశానికి గోషామహల్ నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులు తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన దివ్యాంగులు సమావేశంలో పాల్గొన్నారు. జ్ఞాన్‌బాగ్ కాలనీ ప్రాంతానికి చెందిన పి.పద్మగౌడ్ తన సోదరుడు పి.వెంకటేశ్ గౌడ్‌తో కలిసి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత దివ్యాంగుల సంక్షేమానికి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దివ్యాంగుల అభ్యున్నతికి పాటు పడుతున్నారని, తమకు అందిస్తున్న పెన్షన్‌ను పెద్ద మొత్తంలో పెంచడం సంతోషంగా ఉందన్నారు. **- అబిడ్స్, అక్టోబర్ 19**

# ప్రారంభమైన దాండియా






ఎగ్జిబిషన్ మైదానంలో దాండియా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రాజస్థానీ ప్రగతి సమాజ్ ఎగ్జిబిషన్ సొసైటీ, ఎగ్జిబిషన్ ఎకనామిక్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గర్భ దాండియా ఉత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్ రాఠీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన గర్భ దాండియా ఉత్సవ్‌ను ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు వనం సత్యేందర్, కార్యదర్శి బి. హనుమంతరావు, ఎకనామిక్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ గంగాధర్ రావు, కార్యదర్శి జీవీ రంగారెడ్డి, చరణ్ జిత్‌సింగ్, రాజేందర్, ఆదిత్య మార్గం, సురేందర్‌రెడ్డి, వినయ్ కుమార్, సుమిత్ రాఠీ, గిరిదారి లాల్ దాగా, మనోజ్ జైస్వాల్, దీపం విచ్చేసి ప్రారంభించారు. గోవింద్ రాఠీ మాట్లాడుతూ.. 22వ తేదీ వరకు ఈ గర్భ దాండియా కొనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. **- అబిడ్స్, అక్టోబర్ 19**



తాళ్లగడ్డ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన గాయత్రీమాత ఆలయంలో గురువారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలు చేశారు. సంఘ సేవకురాలు మాధవీలత, ఆలయ కమిటీ చైర్మన్ సూర్యప్రకాశ్ దంపతులు, రామచంద్రశేఖర శర్మ పాల్గొన్నారు.

## 27న సత్కళాభారతి వార్షికోత్సవం

రవీంద్రభారతి,అక్టోబర్ 19 : సత్కళాభారతి 27వ వార్షికోత్సవం 27 న రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహిస్తామని అధ్యక్షుడు సత్కళాభారతి సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. వార్షికోత్సవం సందర్భంగా 27 సంవత్సరాలు నిండిన బాలబాలికలకు,యువతకు భాగవత పద్యగాన పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలలో పాల్గొనే గాయకులు 27 సంవత్సరాల వయస్సులోపు ఉండాలి( ఆధార్ కార్డుప్రకారం) . భాగవతంలోని ఏదేని రెండు పద్యాలు రాగయుక్తంగా, భావయుక్తంగా గానం చేయాలి. భావం కూడా చెప్పాలన్నారు.పోటీదారులు కేవలం తంబూరా సహకారంతోనే (అవసరమైనచో )పద్యగానం చేయాలి. విజేతలకు మొదటి బహుమతి రూ.3000, రెండవ బహుమతి రూ.2000, మూడవ బహుమతి రూ.1000 ఇవ్వబడును. పై నిబంధనలకు లోబడి పాల్గొన దలచిన గాయనీగాయకులు ఈ నెల 25లోపు అంగీకారాన్ని తెలుపుతూ పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలన్నారు. పోటీలు తేదీ 27 సాయంత్రం 4 నుండి రవీంద్రభారతి సమావేశ మందిరంలో నిర్వహించబడును. అనంతరం సభా కార్యక్రమాలలో బహుమతుల ప్రదానం జరుగుతుంది. న్యాయ నిర్ణేతలదే తుదినిర్ణయం, సంప్రదించాల్సిన గాయనీగాయకులు ఈ ఫోన్ నంబర్‌కు 98885673828 లోపు సంప్రదించాలన్నారు.

## శ్రీ లలితాదేవి అలంకరణలో..



నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం విజయనగర్ కాలనీలోని శ్రీ హనుమాన్ దేవస్థానం ఆవరణలోని శ్రీ బాలత్రిపుర సుందరి ఆలయంలో శ్రీ లలితాదేవి అలంకరణలలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు వైదిక నిర్వాహకులు అశోక్ జోషి ఆధ్వర్యంలో నిత్య పూజా సేవలను నిర్వహించారు. శుక్రవారం సరస్వతి దేవి పూజా కార్యక్రమాన్ని ఆలయ మాజీ ట్రస్టు చైర్మన్, ట్రస్టు మాజీ బోర్డు సభ్యులతో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస శర్మ తెలిపారు. శివాలయం అర్చకులు శ్రీనివాస శర్మ, రామాలయం అర్చ కులు రాజ్ కుమారాచార్యులు, హనుమాన్ ఆలయం అర్చకులు రామేశ్వర్ జోషి పాల్గొన్నారు.

**- సుల్తాన్‌బజార్, అక్టోబర్ 19**

### మద్యం మత్తులో అలజడి..

## యువకుడికి జైలు

అబిడ్స్, అక్టోబర్ 19 : మద్యం సేవించి అలజడి సృష్టిస్తున్న ఓ యువకుడిని అబిడ్స్ పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందుహాజరు పర్చగా మూడు రోజుల సాధారణ జైలు శిక్ష విధించడంతో పాటు 550 రూపాయల అపరాధ రుసుమును విధించారు. ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం..కింగ్ కోఠి పర్దాగేట్ ప్రాంతానికి చెందిన సత్తార్ అలీ అదే ప్రాంతంలో మద్యం సేవించి రహదారిపై అలజడి సృష్టించడంతో అబిడ్స్ పోలీసులు అతడిని అరెస్ట్ చేసి గాంధీభవన్ ప్రాంతంలోని మూడవ స్పెషల్ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చారు. న్యాయమూర్తి అతనికి మూడు రోజుల సాధారణ జైలు శిక్ష విధించడంతో పాటు 550 రూపాయల అపరాధ రుసుమును విధించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.